**పత్రికా ప్రకటన** **తేది.05-09-2018**

జి.హెచ్.యం.సి. పరిధిలో గణేష్ చవితి పండుగ, గణేష్ నిమజ్జనంలను శాంతియుతంగా, ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర హోం శాఖామాత్యులు శ్రీ నాయిని నరసింహ్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

బుధవారం సచివాలయంలో గణేష్ చవితి పండుగ, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై నగర మేయర్ బొంతురామ్మోహన్ తో కలసి ఆయన సమీక్షించారు. వివిధ శాఖల అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటి సభ్యులతో నిర్వహించిన సమావేశంలో హోం మంత్రి మాట్లాడుతూ, గత సంవత్సరం లాగా ఈ సంవత్సరం గణేష్ చవితి, నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవడానికి అన్ని శాఖలు తగు ఏర్పాట్లు చేయాలని, భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు తగు సహకారం అందించాలని కోరారు. గణేష్ పండుగను ప్రశాంతంగా నిర్వహించడానికి అవసరమైన పోలీసు సిబ్బందిని నియమించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీస్ ఆధికారులను ఆదేశించారు. గణేష్ విగ్రహాల ఉరేగింపు మార్గాలలో సిసి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించారన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తుల కోసం వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా మందులు, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం అదనపు ట్రాన్స్ ఫార్మర్లను , టీములు,స్టాండ్ బై ట్రాన్స్ ఫార్మర్లు అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పర్యాటక శాఖ ద్వారా అవసరమైన స్విమ్మర్లను సిద్దంగా ఉంచాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక శాఖ ద్వారా గత సంవత్సరం లాగానే ఈ సారి కూడా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ , ప్రచార కార్యక్రమాలు

చేపట్టాలని ఆదేశించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా యం.యం.టి.ఎస్., మెట్రో రైళ్లు తిరిగే సంఖ్యను పెంచాలని మెట్రో అధికారులను ఆదేశించారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ కు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని , భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటి సభ్యులకు తెలిపారు.

నగర మేయర్ బొంతురామ్మోహన్  మాట్లాడుతూ , జి.హెచ్.యం.సి అద్వర్యంలో ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జి.హెచ్ .యం.సి పరిధిలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాలలో పాడైపోయిన రోడ్లను సెప్టెంబర్ 10 వ తేదీ లోగా రిపేర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జి.హెచ్.యం.సి కమీషనర్ దాన కిషోర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 23న జరిగే నిమజ్జనానికి 35 నిమజ్జన ప్రాంతాల్లో 117 క్రేన్‌లను ఏర్పాటు చేశామని, వీటితో పాటు మరో 96 మొబైల్ క్రేన్‌లను కూడా జి.హెచ్.యం.సి ద్వారా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అవసరమై న పక్షంలో అదనపు మొబైల్ క్రేన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2017 సంవత్సరం కన్నా ఈ సారి నిమజ్జనానికి క్రేన్‌ల సంఖ్యను పెంచామని తెలిపారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జన కొలనులను క్లీన్ చేయడంతో పాటు శుభ్రమైన నీటితో నింపడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గణేష్ నిమజ్జన శోభయాత్ర జరిగే మార్గాల్లో రోడ్డు రీకార్పెటింగ్, మరమ్మతులు, గుంతల పూడ్చివేతను సెప్టెంబర్ 10వ తేదీలోపు పూర్తిచేయడానికి రూ. 10.52 కోట్లు కేటాయించామని తెలియజేశారు. ఈ మార్గాల్లో 34,926 టెంపరరీ లైటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నామని, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేకంగా గణేష్ యాక్షన్ టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. అవసరమైన మేరకు మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నిమజ్జనం జరిగే రోజు 30 లక్షల మంచినీటి సాచెట్లను మెట్రో వాటర్ బోర్డు ద్వారా అందుబాటులో ఉంచుతామని ఆయన తెలిపారు.

ఆర్ అండ్ బి శాఖ ముఖ్యకార్యదర్శి సునీల్ శర్మ మాట్లాడుతూ, రహదారులు, భవనాల శాఖ ద్వారా నిమజ్జనం జరిగే చెరువుల వద్ద పోలీసుల సహకారంతో బ్యారికేడింగ్ చేపడతున్నామన్నారు. నిమజ్జనానికి అవసరమైన వాహనాల ను సేకరించి, రవాణా శాఖ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గణేష్ పండుగ సందర్భంగా భక్తుల సౌకర్యం కోసం అదనంగా బస్సుల ను ఆర్.టి.సి. ద్వారా రాత్రి సమయాలలోను నడుపుతామని తెలిపారు.

హెచ్.యం.డి.ఎ కమీషనర్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ , హెచ్.యం.డి.ఎ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆద్వర్యంలో ఎన్.జి.ఓ లు , స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా జంట నగరాలలోని 40 ప్రాంతాలలో లక్ష ఎనబై వేల మట్టి వినాయక విగ్రహాల ను తయారు చేసి పంపిణికి సిద్దంగా ఉంచామని ఈ సందర్భంగా తెలిపారు.

నగర పోలీసు కమీషనర్  అంజనీ కుమార్ మాట్లాడుతూ, సిటిలో నిమజ్జన కార్యక్రమం ప్రతి సారి లాగే ఈ సారి కూడా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. గణేష్ పండుగ మొదలు కొని నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.  ఈ సందర్భంగా జంట నగరాలు, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమీషనరేట్ల పరిధిలో తగినంత పోలీసు సిబ్బందిని పర్యవేక్షణకై నియమించడం జరుగు తుందన్నారు. అన్ని శాఖల సమన్వయం తో నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. గణేష్ పండుగ, మొహర్రం ఒకే సమయంలో వస్తున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకొనుటకు చర్యలు తీసుకుంటామన్నారు. భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గణేష్ మండపాల సభ్యుల తో మాట్లాడి నిమజ్జనాన్ని ఉదయం

నుండే  జరిగే విధంగా చూడాలని అన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలలో 270 సి.సి.కెమెరాల ఏర్పాటు తో పాటు బషీర్ బాగ్ లో అన్నిశాఖల సమన్వయం తో కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు.

ఈ సమావేశంలో  ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, ముఖ్యకార్యదర్శులు అధర్ సిన్హా , రాజీవ్ త్రివేది,  వికాస్ రాజ్,  శివశంకర్ , మెట్రోరైల్ యండి ఎన్.వి.యస్ రెడ్డి,  హైదరాబాద్ జిల్లా కలెక్టర్ రఘునందన్ రావు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ లోకేష్ కుమార్ , మేడ్చల్ జిల్లా కలెక్టర్ యం.వి.రెడ్డి, టాన్స్ కో సి.యం.డి. రఘుమా రెడ్డి,  రాచకొండ సి.పి మహేష్ భగవత్  , సైబారాబాద్ పోలీస్ కమీషనర్ సజ్జనార్,    ఫైర్ సర్వీస్ డిజి గోపి కృష్ణ    , సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, తదితరులు  పాల్గొన్నారు.

---

**జారీచేసినవారు కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం**